# దేవునితో మాట్లాడటం

## Speaking to God

**పాఠ్యోద్దేశం:** మనం దేవునికి ఒక వ్యక్తి వలె సరైన ఉద్దేశంతో ప్రార్థించినప్పుడు ప్రార్థనలకు దేవునిచేత జవాబు ఇవ్వబడుతుందని తెలియజేయటం.

**లేఖనం:** మత్తయి 6:5-15.

## ఉపోద్ఘాతం

ఒక వేషధారిని ఎవ్వరూ అభినందించరు. మత్తయి సువార్తలో ఈ పదం ప్రభువు చేత పదిహేను సార్లు వాడబడింది. "హుపొక్రైట్స్" (hupokrites) అనే గ్రీకు పదం ఇంగ్లీషులో "హిపోక్రైట్" - "hypocrite" అని తర్జుమా చేయబడింది. "హిపొక్రైట్" అంటే "వేషధారి." దీనికి మూల అర్థం ఏమిటంటే "మాట్లాడేవాడు." గ్రీకు మరియు రోమా "వేదిక -నటులు" అనేక మందిగా ఉన్న శ్రోతల కొరకై తమ స్వరాలకు మరింత శక్తినిచ్చుటకు కొన్ని యాంత్రిక సాధనాలతో ఒక మాస్కును ధరించేవారని మనకు చెప్పబడింది. అతడు లేక ఆమె అసలైన తన ముఖాన్ని కప్పుకొని మాట్లాడు వ్యక్తి అనే తలంపును మనం దీని నుండి పొందుతున్నాం. "వేషధారి" యొక్క మానవ గుణానికి వ్యతిరేక పదం "యదార్థత." యదార్థత అంటే "మనం రేపు లేక భవిష్యత్తులో చేస్తామని చెప్పేవి మనం చేయడమే." ప్రజలు సత్యాన్ని మాట్లాడినప్పుడు, వారు మాట్లాడటానికి ముందు ఏమి జరిగిందో వాటిని గూర్చి వాస్తవాలను చెప్తారు; ప్రజలు యదార్థతో మాట్లాడినప్పుడు భవిష్యత్తులో జరగడానికి వారు ఆలోచించిన వాటిని గూర్చి మాట్లాడతారు. ప్రజలలో ఈ గుణలక్షణాన్ని ప్రతి ఒక్కరు అభినందిస్తారు, దేవుడు కూడా అభినందిస్తాడు. "నిష్కాపట్య దృష్టి"తో కాకుండా మరి దేనితోనైనా దేవునితో ధైర్యంగా ఎవరు మాట్లాడతారు?

ఉద్దేశానికి సంబంధించి దానములివ్వడాన్ని గూర్చి చెప్పబడినట్లుగానే ప్రార్థన గురించి కూడా అవే విషయాలు చెప్పబడగలవు. ఉపోద్ఘాతాన్ని మరియు ఒకటో పాఠాన్ని దయచేసి తిరిగి మరలా చదవండి. ప్రార్థించే బహు కొద్ది మంది ప్రజలు మాత్రమే ఎరిగినవారై ప్రార్థిస్తారు. అయినా, ప్రార్థన చేయటానికి కోరబడియున్నామనే భావనతో అనేకమంది ప్రార్థన చేయడానికి బలమైన అవకాశమున్నది. దానములివ్వడంలో వలెనె, ఇక్కడ కూడా మనం తీసుకోవాల్సిన రెండు పెద్ద జాగ్రత్తలు ఉన్నాయి. మనుష్యులకు కనబడాలని చేసే ప్రార్థనను గూర్చి జాగ్రత్తపడటం. అర్థం లేని మాటలను పదే పదే వల్లించడం ద్వారా చేసే ప్రార్థనను గూర్చి జాగ్రత్తపడటం. దానములివ్వడాన్ని గూర్చిన మొదటి పాఠంలో ఈ తప్పుడు ఉద్దేశాలలో మొదటి దానిని గూర్చి మనం ఇప్పటికే చర్చించుకున్నాము. ఇక్కడ కూడా అదే విధమైన అన్వయింపు చేయబడగలదు. మరొక రీతిగా చెప్పాలంటే, దేవుని చేత మనం ప్రతిఫలాన్ని పొందాలంటే ఆయన మాత్రమే మనకు శ్రోతయై/వీక్షకుడై ఉండాలి.

మన వాక్య భాగాన్ని యేసు బోధించినప్పుడు ఆయన మనస్సులో కలిగియున్న రెండు రకాల శ్రోతలను మన మనస్సులో ఉంచుకోవాలి. "మనుష్యులకు కనబడవలెనని" సమాజమందిరములలో మాటలు వల్లించిన వేషధారులు ఆయన బోధకు ఆనాటి శ్రోతలైయున్నారు. కొన్ని సంవత్సరాల తర్వాత, సంఘక్షేమాభివృద్ధి కోసం మన వాక్య భాగంలో యేసు బోధను మత్తయి వ్రాసాడు. సంఘంలో వేషధారణ అనేది కొనసాగే ఒక గుణ బలహీనతగా ఉంటుందని యేసు స్పష్టంగానే తలంచాడు. కొంతమంది మొదటి క్రైస్తవులు దేవునితో మాట్లాడి "మనుష్యులకు కనబడవలెనని" పదాలను వల్లించేవారు. కొంతమంది వారం వెంబడి వారం అవే సంగతులను గూర్చి మాటలు వల్లించేవారు. అయినా, వారు ఎల్లప్పుడూ "ప్రభువా వేషదారులుగాను వదరుబోతులుగాను మేమున్నందుకు మమ్మల్ని క్షమించు" అనే దానితో వారి ప్రార్థనను ముగిస్తారు.

మన వాక్య భాగంలో యేసు చేసిన ప్రార్థనను ఆయన యొక్క ఆనాటి శ్రోతల కంటె సంఘం మరింత చక్కగా స్వీకరించింది. ఎందుకంటే ఆనాటి శ్రోతల యొద్దకు దేవుని రాజ్యం ఎలా వస్తుందో దాని గూర్చిన భౌతిక దృక్పథాన్ని వారు కలిగియున్నారు. "దేవుని రాజ్యము మీ మధ్యనే ఉన్నది" అనే మాట ఏమిటో వారు గ్రహించలేదు (లూకా 17:21). దేవుని రాజ్యాన్ని గూర్చి యేసు యొక్క ఆనాటి శ్రోతల కంటె స్పష్టమైన దృకథాన్ని నేటి క్రైస్తవులనేక మంది కలిగియుండలేదు. యేసు మరలా వచ్చినప్పుడు ఆయన దేవుని రాజ్యమును స్థాపిస్తాడని కొంతమంది "క్రైస్తవ మత" ప్రజలు అనుకుంటున్నారు. దావీదు మరియు సొలొమోను పరిపాలించిన దేవుని రాజ్యమొకటి ఉంది మరియు యేసు పరిపాలించే దేవునిరాజ్యం మరొకటి ఉందని ఇంకొంతమంది ఆలోచిస్తున్నట్లు కనబడుతుంది. దేవుని రాజ్యం మరియు క్రీస్తు సంఘం రెండూ ఒక్కటేనని మరికొంత మంది సంకుచితమైన దృక్పథాన్ని కలిగియున్నారు. ఆయన బోధించిన ప్రార్థనను మనం చేయటానికి ముందు రాజైన యేసుతో ఉన్న దేవుని రాజ్యం యొక్క మన దృక్పథాన్ని పునః సమీక్ష చేయుటకు ఇది మనందరికి సహాయపడుతుంది.

## పాఠం

ప్రార్థనలో దేవుడ్ని సమీపించటాన్ని గూర్చి యేసు బోధ యొక్క అభ్యాసాన్ని మనం చేయుచుండగా మనం పునఃసమీక్షింపగోరు కొన్ని ఇతర వేదాంతాలు ఉన్నాయి. ప్రార్థనలో చాలా రూపములున్నాయి అనేది ఒక వాస్తవం. నేను వ్రాసిన "దేవుని రాజ్యము" అనే పుస్తకంలో "ఆరాధన" అనే పాఠం నుండి తీసుకొనబడిన ఒక భాగం క్రింద ఉంది.

*క్రొత్త నిబంధనలో కొన్ని వివిధ గ్రీకు పదముల నుండి ఆరాధన అనే పదము తర్జుమా చేయబడినట్లుగానే "ప్రార్థన" అనే మాట కూడా తర్జుమా చేయబడింది. మూలములన్నిటి*

నుండి ప్రార్థన యొక్క సంపూర్ణ నిర్వచనాన్ని మనం అభివృద్ధి చేసుకున్నప్పుడు, మన నిర్వచనం ఇలా ఉంటుంది: మన కోరికలతో దేవుడ్ని వేడుకుంటాము, మన శ్రమలలో ఆయన విజ్ఞాపన చేయునట్లు మనం ఆయనను అడుగుతాము మరియు ఆయన యెదుట మన జీవితాన్ని కుమ్మరిస్తాము. క్రైస్తవుల చేత ఎప్పుడైనా మరియు ఎక్కడైనా ఆరాధనలో తక్షణమే చేయబడగల అంశము ప్రార్థన (1 థెస్స. 5:16). పతనమైన క్రైస్తవులు కూడా ఒకవేళ వారు మారుమనస్సును పొందినట్లయితే తమ పాపాలను క్షమించమని దేవుడ్ని తక్షణమే వేడుకోవచ్చు (అపొ. కార్య. 8:22). మనకంటె గొప్పదైన శక్తి యొక్క గుర్తింపును ప్రార్థనలో ఆరాధన అనేది గట్టిగా కోరుతుంది.

సహాయం కోసం దేవుడ్ని అడగటానికి క్రైస్తవులు చాలా తరుచూ చేసే ప్రార్థన ఒక రకమైన ప్రార్థన. ఈ రకమైన ప్రార్థన ఖచ్చితంగా మూడు భాగాలుగా విభజింప బడాలి: విశ్లేషించుట, అడుగుట మరియు యత్నం చేయుట. సర్వ శక్తిమంతుడైన దేవునియెదుట మన జీవితాలను మనం తప్పక **విశ్లేషించుకోవాలి**, తర్వాత మన లోటుపాటులను భర్తీచేయమని ఆయనను **అడగాలి** మరియు **యత్నించు** గురిని చేరుటకు దేవుని సహాయం మనకవసరము. ఈ విధమైన ప్రార్థన మన స్వంత బలాలను మరియు స్వంత బలహీనతలను మనం పరిగణించేలా చేస్తుంది. మన ప్రార్థనా సమయం నొద్ద మనమెక్కడ నిలబడ్డామో మన పరిస్థితిని మనం తప్పక దృఢపరచుకోవాలి. మనం యత్నించు గురిని చేరుటకై దేవుని నుండి మనకవసరమైన దానిని కూడా తప్పక దృఢపరచుకోవాలి. దేవుడు మనకోసం చేయమని మనం అడిగే వాటితో మనం ఏమి చేయనైయున్నామో దానిని గూర్చిన ఒక మాట ఎల్లప్పుడు అడిగే ప్రార్థనలో చేర్చబడుతుందని దయచేసి గమనించుము. మన స్వంత సామర్థ్యమును విశ్లేషించుకొన్నదానిని బట్టి యత్నించే మన సాధింపు ఆధారపడి ఉంటుంది.

దయచేసి యోహాను 17:1-26 చదువుము. వివిధ పదజాలములను ఈ క్రింది విధంగా మూడు శీర్షికల క్రింద వేరుచేద్దాము: యేసు తన పరిస్థితిని విశ్లేషించిన భాగము, యేసు దేవుడ్ని జోక్యము చేసుకొనుమని అడిగిన భాగం మరియు ఇతర రెండు భాగాల ఫలితంగా ఏమి జరగాలని ఆయన ఆశించాడో దానిని ఆయన యత్నించిన భాగం. ఉదాహరణకు, మొదటి వచనంలో, యేసు తన పరిస్థితిని విశ్లేషించి "ఘడియ వచ్చియున్నది" అని ముగించాడు. ఆయన "నీ కుమారుని మహిమపరచుము" అని దేవుడ్ని అడిగెను. నా ఘడియ వచ్చియున్నది మరియు నీ కుమారుని మహిమపరచుము అను వాటి యొక్క ఫలితమే ఆయన యత్నించునదై యున్నది. యోహాను సువార్త పదిహేడవ అధ్యాయంలో యేసు చేసిన ప్రార్థనంతయు ఈ మూడు శీర్షికల క్రింద వర్గీకరింపబడగలదు.

దేవునికి చేయు ప్రార్థన ఆరాధనలో ఒక ప్రయోజనమున్నది. మనల్ని మనం పరీక్షించుకొనుటకు కారణమగుశక్తియే ఆ ప్రయోజనము. కొంతమంది ప్రజలు వారు కనుగొనిన దానిని ఇష్టపడరు గనుక వారు తమను తాము పరీక్షించుకోవడం అరుదు. తీర్పు దినమున దేవుడు మనల్ని చూడక మును పే క్రైస్తవులమైన మనం మనల్ని మనం చూసుకోవల్సినవసరమున్నది. తమను తాము పరీక్షించుకొను పాపులు వారైననూ లేదా వారి స్నేహితులైనను జయించలేని లోపాలను కనుగొంటారు. క్రైస్తవులైన మనకోసం దేవుడు లోటుపాటులను భర్తీ చేసినట్లయితే ఏమి సంభవించాలని దేవుని యెదుట మనం యత్నం చేసామో దాని విషయంలో ఆయనను జోక్యము చేసు కొనుమని అడిగే హక్కు మనకున్నది (1 యోహాను 5:13-15). ఈ ఆరాధన యొక్క మరొక ప్రయోజనము ఏమిటంటే ప్రార్థనలను విని కార్యాలను జరిగించగల దేవునియందలి విశ్వాసాన్ని అది నిర్మిస్తుంది. మనం సహాయాన్ని పొంది దేవుని కోసం మరియు మన కోసం లక్ష్యాలను పూర్తి చేస్తాము. మనం గనుక ఎడతెగక ప్రార్థిస్తే మనమెన్నడును భయపడము (లూకా 18:1; 1 థెస్స. 5:17)

మరొక రకపు ప్రార్థనలో మన జీవితాలలో దేవునితో జరిగిన సంగతులను గూర్చి ఆయనకు మనం చెప్తూకుంటాము. దయచేసి అపొ.కార్య. 4:24-31 చదువుము. ఈ క్రైస్తవులు ఆ సమయంలో యెరూషలేములో వారికి జరుగుచున్న దానిని గూర్చి దేవునికి ఒక వృత్తాంతమును చెప్పుటచేత ప్రార్థిస్తున్నారు, కాని వారి వృత్తాంతంలో దేవుడ్ని ఉంచి చెప్పారు. ప్రతి తండ్రి లేక తల్లి వారి పిల్లలు తమను గూర్చి వృత్తాంతమును చెప్పునప్పుడు దానిలో వారి ప్రస్తావన ఉండినప్పుడు అది వినుటకు తల్లిదండ్రులు ఇష్టపడతారు. మన దైనందిన జీవితాల వృత్తాంతమును దేవునికి ఆయన బిడ్డలు చెప్పడాన్ని వినుటకు ఆయన ఇష్టపడుతున్నాడు, కాని ఆ వృత్తాంతములో ఆయన ఒక భాగమైయుండాలని కోరుతున్నాడు. అంటే, భూమి మీద మనం జీవించు సమయంలో దేవునితోను, అలాగే మన యొక్క వాస్తవికతతోను ఏకీభవిస్తాము. ప్రస్తుత కాలములో ఇప్పుడున్న దేవుని రాజ్యము మరియు ఇప్పుడు సంభవిస్తున్న సంగతులే మన వాస్తవ ప్రపంచంలో ఉంటాయి. ఇది మన మతానికి మరియు మన జీవితాలకు మధ్య ఉన్న ఖాళీని తొలగిస్తుంది. ఫలితంగా ఆరోగ్యకరమైన సంపూర్ణ వ్యక్తిత్వము మరియు దైవత్వముతో సన్నిహిత సంబంధము మనకు లభిస్తాయి. మన ప్రార్థనలన్నియు సూటిగాను మరియు అర్థవంతమైనవిగాను ఉండాలి. యేసు చెప్పాడు, "మరియు మీరు ప్రార్థన చేయునప్పుడు అన్యజనులవలె వ్యర్థమైన మాటలు వచింపవద్దు; విస్తరించి మాటలాడుటవలన తమ మనవి వినబడునని వారు తలంచుచున్నారు" మత్తయి 6:7. **పుస్తకంలో నుండి తీసుకోబడిన భాగం ముగించబడింది.**

ప్రార్థనలో దేవుడ్ని మనం సమీపించేటప్పుడు మేము బాగా అభినందించి దానిలో విశ్వాసముంచు మరొక వేదాంతం ఏమిటంటే -మెల్కీసెదెకు క్రమం చొప్పున ఈ రోజు పని

చేస్తున్న యేసుక్రీస్తు యాజకత్వమే. నేను వ్రాసిన మరొక పుస్తకం "హెబ్రీయులు" అనే దానిలో "దేవునికి చేరువగుట" అనే పాఠంలో నుండి తీసు కోబడిన భాగం క్రింద ఉంది.

*దేవునితో గల మన సహవాసమును బట్టి ఆనందించి మేలుపొందునట్లు దేవుని సన్నిధిలో క్రైస్తవులు తప్పక సౌఖ్యముగా మెలగాలి. మనము దేవుని యొద్దకు ధైర్యముగాను, సౌఖ్యముగాను వచ్చునట్లు హెబ్రీ రచయిత మనకు యేసు యాజకత్వమును అందించెను. యాజకత్వములోని భాగములను దయచేసి గమనించుము:*

**1. ప్రధాన యాజకుడు 2. నిబంధన 3. పాపమునకు బలి**

**మొదటి భాగము:** *మెల్కీ సెదెకు క్రమము చొప్పున ప్రధాన యాజకుడుగా ఉండుటకు దేవుడు యేసును పిలిచెను (5:5-6). యేసు శరీరధారియైయున్న దినములలో కనికరమును మరియు నమ్మకము గల ప్రధాన యాజకుడగు నిమిత్తము, అన్ని విషయములను నేర్చుకొనెనని హెబ్రీ. 2:14-18ను చదివి అర్థం చేసికొనగలము. ఆయన అబ్రాహాము యొక్క ఆత్మీయ సంతానమైన సంఘమునకు సేవచేయు చున్నాడు (హెబ్రీ. 2:16; గలతీ. 3:26-29). దేవుని నిత్యరాజ్యములో మనము ఆయన బిడ్డలుగా నుండునట్లు, యేసు యొక్క యాజకత్వమును దేవుని కృపగా, గ్రంథకర్త వెల్లడిచేసెను. (2:10, 11; 11:16; 12:5-10).*

***రెండవ భాగము:*** *యేసు యొక్క యాజకత్వము ద్వారా దేవుడు క్రొత్తనిబంధనను అనుగ్రహించెను. నిబంధనలో గల చట్టములన్నియు (షరతులు), నిబంధనను అనుగ్రహించిన వారి లక్ష్యమును సాధించును (8:7-13). మలినమైన (కాగితపు) పుట మీద నిత్యజీవ నియమములు ముద్రించబడవు. క్రైస్తవుల హృదయములు, మనస్సులపై వ్రాయబడు జీవ నియమములతో పాటు ఆయన మన పాపములకు క్షమాపణ కూడ అనుగ్రహించెను. దయచేసి దానిని గమనించుము.*

***మూడవ భాగము:*** *దేవుని యొద్ద నుండి క్షమాపణ పొందాలంటే, పాపములకు బలి అర్పింపబడవలెను. తన యాజకత్వపు కార్యక్రమమును ఆరంభించుటకు మునుపు, యేసు మన పాపములకు బలియై పరలోకములో తండ్రి కుడిపార్శ్వమున గల తన చోటికి చేరుకోవలసియుండెను. 'పాపముల విషయములో శుద్ధీకరణము తానే చేసి, ఉన్నత లోకమందు మహామహుడగు దేవుని కుడి పార్శ్వమున కూర్చుండెను' అని గ్రంథకర్త తన ప్రారంభ మాటలలో చెప్పెను (హెబ్రీ. 1:3).*

హెబ్రీయులు పుస్తకంలోనుండి తీసుకోబడిన భాగం **ముగించబడింది.**

ప్రతిఫలంగా, మనం దేవునితో మాట్లాడుట ప్రారంభించడానికి ముందు మనం యేసుక్రీస్తు యాజకత్వం యొక్క పనిని గుర్తించటాన్ని నిశ్చయించుకోవాలి. ఇది లేకుండా ఎవ్వరూ దేవుడ్ని సమీపించలేరు (1 కొరింథీ. 8:6; 1 తిమోతి 2:5,6; హెబ్రీ. 4:14-16). యేసుక్రీస్తు మొదట ప్రధాన యాజకుడు. ఆయన ప్రధానయాజకునిగా పనిచేస్తున్నాడు. "నా చిన్న పిల్లలారా, మీరు పాపము చేయకుండుటకై యీ సంగతులను మీకు వ్రాయుచున్నాను. ఎవడైనను పాపము చేసిన యెడల నీతిమంతుడైన యేసుక్రీస్తు అను ఉత్తరవాది తండ్రి యొద్ద మనకున్నాడు." 1 యోహాను 2:1 అని యోహాను చెప్పాడు. కాబట్టి, ఒక ప్రత్యేకమైన పాపము యొక్క క్షమాపణను వెదకునట్లుగా మనం దేవుడ్ని సమీపించేటప్పుడు, మన పక్షాన ఉండే న్యాయాధిపతిగా అర్హతను పొందుటకై ఈ భూమి మీద ఉండిన యేసుక్రీస్తు సన్నిధిని గూర్చి మనం జాగ్రత్త కలిగియుండాలి (హెబ్రీ. 2:16-18).

తరచుగా మన పాపము వేరొక వ్యక్తితో మన సంబంధం ఉండేలా చేస్తుంది. మరొక వర్గాన్ని క్షమించుటకు మనం నిర్ణయించుకోక ముందు మన పరిస్థితిని దేవుడు పరిగణించాలని అడగటానికి మనం ఏ మాత్రం ఆలోచన చేయరాదు (మత్తయి 6:14,15). ఇదేదో నవ్వడానికి చెప్పబడినట్లు కొంతమంది అనుకుంటారు. యేసు దీనిని చాలా తీవ్రంగా చెప్పాడు. ఒకవేళ, దేవునికి అర్థమయ్యే రీతిలో మన పరిస్థితిని వివరించే సరియైన మాటలు మన దగ్గర లేవని మనం భావిస్తే, క్రైస్తవులు చింతించాల్సిన అవసరం లేదు. దేవునితో మనం చేసే సంభాషణలో పరిశుద్ధాత్మ కూడా ఉంటాడు (రోమా 8:26,27).

మనం దేవునితో మాట్లాడినప్పుడు రెండు విధాలుగా ఉండటాన్ని గూర్చి యేసు ఇచ్చిన హెచ్చరికను మనం అభినందించగలం. ఒక్కసారి ఆలోచించండి, మన ఆత్మలు వచ్చిన మన సృష్టికర్త సన్నిధిలో మనం నిలబడుతున్నాం. యేసు అక్కడ మన న్యాయాధిపతిగా మన పక్షమున ఉన్నాడు, అదే సమయంలో ఆయన మన హృదయాలను పరిశీలిస్తున్నాడు. అవసరమైతే పరిశుద్ధాత్మ సహాయం చేయటానికి ఇష్టపడుచున్నాడు మరియు సిద్ధంగా ఉన్నాడు. హేతువాదానికి మరియు వేలెత్తి చూపుటకు అది మనకు సమయం కాదు. మనకెప్పుడైతే పాపంతో సమస్య ఉందో మనం "నిష్కాపట్య దృష్టి" తో దేవుడ్ని సమీపించి తండ్రియైన దేవుని యెదుట ఆ సమస్య నుండి బయటపడాలి. వారు మనకు సహాయం చేయుటకు ఇష్ట పడుచున్నారు.

రెండవదిగా, లోక పాపముల కొరకు దేవునికి "యేసు మన అర్పణ" అనే దానితో "యేసు మన ప్రధానయాజకుడు" అనే దానిని తారుమారు చేయవద్దు. లేవీయ యాజకత్వంలో ఉండినట్లుగా, ప్రధానయాజకుడు మరియు అర్పణ అనేవి రెండు వేరు వేరు విషయాలు. విశ్వాసం చేత నీతిమంతులుగా తీర్చబడు సిద్ధాంత ప్రకారం మనం ప్రార్థించుచుండగా మన కోసం యేసు రక్తము మన "ప్రాయశ్చిత్తార్థబలి"గా పని చేయుచున్నది (రోమా 3:21-26). నీతిమంతులుగా తీర్చబడుట అనేది లేకుండా దేవుని సన్నిధిలో మనం సమాధానము కలిగియుండలేము (రోమా

5:1). అదే సమయంలో పాపంతో మనకొక వ్యక్తిగత సమస్య ఉన్నప్పుడు ఒకవేళ మనం ఆ పాపాన్ని ఒప్పుకున్నట్లయితే, "పాపములను ఇకను ఎన్నడును జ్ఞాపకము చేసికొనడు." హెబ్రీ. 8:12. అని దేవుని క్రొత్త నిబంధన చెప్పుచున్నది. శుద్ధ మనస్సాక్షియే దానికి ప్రతిఫలం (హెబ్రీ. 10:1-3).

మనం వేరే పుస్తకాలలో నుండి చూసిన కొన్ని పాఠ్యాంశాలను బట్టి మరియు పౌలు తిమోతికి చెప్పిన దానిని బట్టి వివిధ రకాల ప్రార్థనలు ఉన్నాయి (1 తిమోతి 2:1). మన వాక్య భాగంలో యేసు మాదిరి ప్రార్థన కొన్ని వివిధ రకాల ప్రార్థనలను కలిగియుంది. దేవుని పరిశుద్ధతను స్తుతించడంతో ఆయన ప్రారంభించాడు. ప్రతి ప్రార్థనలో ఏదో ఒక దాని కోసం మనం దేవుడ్ని అడగాల్సిన అవసరం లేదు. కాని మనం చేసినప్పుడు యేసు భూమి మీద ఉన్నప్పుడు ఉపయోగించిన సామీప్యాన్ని అనుసరించాలి.

అడిగే ప్రార్థనలో, మొదటిగా, మనం పరిస్థితిని ఎలా చూస్తున్నామో దేవునికి స్పష్టంగా వివరించాల్సిన అవసరత ఉంది. మనం అడుగక ముందే మనకేమి అవసరమో దేవునికి ఖచ్చితంగా తెలుసు. ఇదేమీ ప్రశ్నకాదు, మనకేమి అవసరమని మనం తలుస్తున్నామో అది మనకు తెలుసా? అనేది ప్రశ్న. మనం దానిని ఆలోచించామా? మన ప్రార్థనకు దేవుడు జవాబు ఇచేటప్పుడు ఆయన మనకు అనుగ్రహించు దానితో మనమేమి చేస్తామో అనే దానిని గూర్చి తలంచామా? మనం దానిన "పలుకుట" ఆయన వినాలని కోరుతున్నాడు. మనం అడుగుతున్నది ఆయన చిత్తప్రకారమైనదని అని మనకు తెలుసా? పరిశుద్ధాత్మకు తెలుసు. ఈ రకమైన ప్రార్థన చేయటానికి కొంత లోతైన ధ్యానం అవసరం. ఇది "ఉపవాసము"ను కూడా కలుపుకుంటుంది. మన తర్వాత అభ్యాసంలో ఉపవాసాన్ని గూర్చి అభ్యసిద్దాం.

అనేకమంది ప్రజలు ఆశ్చర్యపోయే ఒక ప్రశ్నకు అపొస్తలుడైన యోహాను జవాబు చెప్పాడు. దేవుడు నిజంగా ఆలకిస్తున్నాడా? కొంతమందికి వారు ప్రార్థిస్తున్న తీరును బట్టి దేవుడు నిజంగా ఆలకిస్తాడని అంతగా తెలియకపోవడం సుస్పష్టం. యోహాను ఇలా అన్నాడు:

> *దేవుని కుమారుని నామమందు విశ్వాసముంచు మీరు నిత్యజీవముగలవారని తెలిసికొనునట్లు నేను ఈ సంగతులను మీకు వ్రాయుచున్నాను. ఆయనను బట్టి మనకు కలిగిన ధైర్యమేదనగా, ఆయన చిత్తానుసారముగా మన మేది అడిగినను ఆయన మన మనవి ఆలకించునునదియే. మనమేమి అడిగినను ఆయన మన మనవి ఆలకించునని మన మెరిగిన యెడల మనమాయనను వేడుకొనినవి మనకు కలిగినవని యెరుగుదుము.* 1 యోహాను 5:13-15.

అవును, "దేవునితో మాట్లాడుట" ను గూర్చి కొన్ని ఆధిక్యతలున్నాయి. మొదటిగా మనం క్రైస్తవులమైయుండాలి -యేసురక్తంతో కడుగబడి యేసురక్తమందలి మన విశ్వాసం చేత నీతిమంతులుగా తీర్చబడటంలో కొనసాగాలి. రెండవదిగా, మానవ శరీరంలో ఉన్న జీవితాన్ని అర్థం చేసుకునే మన ప్రధానయాజకుడైన యేసును మనం ఉపయోగించుకోవాల్సిన అవసరత ఉంది. ప్రార్థనలో స్పష్టమైన సంభాషణ మనకు అందుబాటులో ఉంచిన పరిశుద్ధాత్మను మనం అభినందించాలి. మూడవదిగా, మనం దేవుని యెదుట యదార్థంగా ఉండాలి- అంటే వదరుబోతు మాటలు ఆచార వ్యవహారంలో లేకుండా మరియు ఏ విధమైన నకిలీ లేకుండా ఉండటం.

## సారాంశం

అర్థం లేని మాటల్లో తన తల్లిదండ్రులకు చెందిన ఒక బిడ్డకున్న ఖచ్చితమైన సమస్యను మనం గుర్తిస్తాము. ఒకవేళ తన తల్లిదండ్రులకు ఒక అరడజను వివిధమైన మాటలను మాత్రమే ఈ బిడ్డ చెప్తున్నట్లయితే మరియు అలాగే మరలా మరలా చెప్తున్నట్లయితే, ఆ బిడ్డ సమస్య ఏమైయుంటుంది? నైపుణ్యమైన సహాయం లేకుండానే మనలో చాలా మంది ఈ బిడ్డ తల్లిదండ్రుల సంబంధంలో వారికి ఖచ్చితంగా సంబంధించినవాడు కాదు అని చెప్తాం. వాస్తవానికి ఆ బిడ్డ వారిని అసలు వ్యక్తులు గానే గుర్తించలేదని మనం ముగించవచ్చు.

మన పరలోకపు తండ్రికి మనం చేసే ప్రార్థనలలో వాడే వివిధ మాటలను మనం లెక్కించు చివరి సమయం ఎప్పుడైయుంటుంది? బహిరంగ ప్రార్థనలలో ఇతరులనుండి విన్న మాటలను మనం ఉపయోగిస్తున్నామా? కొన్ని అవకాశపు మాటలను మనం నేర్చుకొని బహుశ పది సంవత్సరాల నుండి ఇప్పటికిని వాటిని పదే పదే చెప్పడం సాధ్యమేనా? అన్యులు వారి విగ్రహ దేవతలకు మాటలు వల్లిస్తున్నట్లుగా మనం కూడా అదే సంగతులను బట్టి అపరాధంతో ఉన్నామా?

నిజానికి అన్యులలోను మరియు వారి ఆరాధనలోను ఉన్న తప్పు ఏమిటి? మొదటిగా, వారు ఒక తప్పుడు దేవుడ్ని కలిగియున్నారు. వారు ఒక అబద్ధ దేవుడ్ని కలిగియున్నారు. రెండవదిగా, ఒక బిడ్డకు తండ్రి వలె వారి దేవుడు తమకు ఒక వ్యక్తి కాదు. వారికి వారి అబద్ధ దేవుళ్ళకు మధ్య సంభాషణ లేదు. మన ప్రార్థనలలో మనం వ్యర్థమైన మాటలను మరలా మరలా ఉపయోగించిప్పుడు, దేవుడు మనకు వ్యక్తిగతమైనవాడు కాదని అది బుజువు చేస్తుంది. నిజానికి మన స్వంత పరలోకపు తండ్రి వలె ఆయనను మనం చూడము. మన కొరకు ఉన్న దేవుని కార్యక్రమంలో మన బలహీన విశ్వాసం మరియు దేవుని కార్యక్రమాన్ని మనం తెలుసుకోక పోవటమే సమస్య.

మత్తయి 6:9-13లో యేసు తన శిష్యులకిచ్చిన ప్రార్థనను దయచేసి చదవండి. దానిని కొన్నిసార్లు చదివిన తర్వాత దానిలో ఉన్న ప్రతి మాటను ఒక్కసారే గ్రహించండి. పరలోకంలో వాస్తవికతగా మనం దేవుడ్ని చూడగలమా? మనం చూసిప్పుడు, మనం ఏమి చూస్తాం: సూర్యుడు, మేఘాలు, వర్షం లేక ఈ విశ్వాన్ని మన తండ్రిగా సృష్టించిన దేవుడ్ని చూస్తున్నామా? ఆయన

నామం మనకు పరిశుద్ధమైనదేనా మరియు క్రీస్తు యేసునందు ఆయన ఆశీర్వాదాల మూలంగా ఆయన పరిశుద్ధ సన్నిధిలో మనం సౌఖ్యాన్ని అనుభవిస్తున్నామా?

యేసు తన ప్రార్థనను కొనసాగించాడు: "నీ రాజ్యము వచ్చుగాక; నీ చిత్తము పరలోకమందు నెరవేరుచున్నట్లు భూమియందును నెరవేరును గాక." మనం ఈ మాటలు దేవునితో చెప్పినప్పుడు మనం చెప్పింది దేవుని చిత్తంలో వాస్తవ సమర్పణగాను మరియు విశ్వాసంగా వ్యక్తమవ్వటాన్ని మనం చూడగలం. పరలోకంలో ప్రతి భాగాన్ని దేవుడు పరిపాలిస్తున్నట్లుగా మన జీవితాలలో ప్రతి భాగాన్ని ఆయన సంపూర్తిగా పరిపాలించేలా మనం సిద్ధంగా ఉన్నామా? కొన్ని మాటలను తిరిగి మరలా చెప్పడాన్ని యేసు ఖండిస్తాడని ఆలోచించరాదు. ఒక కుమారుడు తండ్రితో మాట్లాడినట్లు మనం దేవునితో మాట్లాడితే మన జీవితాల్లో దేవుణ్ని పరిపాలించమని ఎన్ని సార్లు అడిగాము అనేది సమస్య కాదు.

" మా అనుదినాహారము నేడు మాకు దయచేయుము." ఒక్క దిన ఆహారాన్ని గూర్చి ఒక్కసారి మాత్రమే అడగటానికి మనం దేవుణ్ని అంతగా నమ్ముతున్నామా? "ఆయన మన గూర్చి జాగ్రత్త తీసుకుంటాడు" అని ఆయన చెప్పాడు.

"మా ఋణస్థులను మేము క్షమించియున్న ప్రకారం మా ఋణములు క్షమించుము." ఈ మాట పన్నెండవ వచనంలో చెప్పబడింది. అలాగే పద్నాలుగు మరియు పదిహేను వచనాలను కూడా మనం చదవాలి. యేసును మన పాపపు అర్పణగా ఉపయోగించుటకు మనం త్వరపడియున్నాము. వాస్తవానికి, కొన్ని సార్లు ఆయన నుండి మనకందరికి కావలసింది అదే, ఆయనను మన శిక్షకునిగా కూడా మనం తప్పక ఉపయోగించాలి. మన పాపాలను క్షమించమని దేవుణ్ని మనం అడగక ముందు ఇతరులపట్ల ఉన్న మన స్వంత వైఖరులను గూర్చి మనం తప్పక ఆలోచించాలని ఆయన చెప్తున్నాడు. మనం ఇతరుల పాపాలను మరియు వారి బలహీనలతను మనం క్షమించనంతవరకు మన పాపాలను క్షమించమని దేవుణ్ని అడగటానికి మనం సిద్ధంగా లేము.

"మమ్మును శోధనలోక తేక దుష్టునినుండి మమ్మును తప్పించుము." ప్రియ తండ్రీ! అపవాది శక్తి క్రిందకు వచ్చే ఈ లోక విషయాల చేత మేము పట్టబడకుండా దయచేసి కాపాడండి.

"రాజ్యము, బలము, మహిమయు నీవైయున్నవి, ఆమెన్." ఈ రీతిగా హృదయం నుండి దేవునికి ప్రార్థించటంలో శక్తిని మనం చూడగలము.

ఈ విషయాలన్నీ మనకవసరమని దేవునికి తెలుసు; అయిననూ, మన స్వంత తండ్రితో మనం మెలిగినట్లు మన పరలోక తండ్రితో మనం సంభాషించాల్సిన అవసరత ఉంది. ఈ విధంగా మనం సరిగా ప్రార్థించినప్పుడు దేవుడు మనకిచ్చే ప్రతిఫలం ఏమిటి? ఒక ప్రతిఫలం ఏమిటంటే ఈ విశ్వాన్ని తయారు చేసిన సర్వశక్తిమంతునితో మనం ఏకమైనప్పుడు మనస్సుకు గొప్ప బలం మరియు గొప్ప సమాధానం ఉంటుంది.

ప్రార్థన అనేది మాట్లాడటం కంటే ఎక్కువైనది. ప్రార్థన అనేది స్వతహాగా విశ్లేషించుకునేది. ప్రార్థించుమని యేసు మనకు బోధించినట్లుగా మనం ప్రార్థించినప్పుడు, మన దేవుని పట్ల, మన తోటి మనుష్యుల పట్ల మరియు మన పట్ల ఉన్న సంబంధంలో మానసికంగా చురుకుగా ఉంటాము. మన స్వతహా- విశ్లేషణలో దేవుడు మనకు సహాయం చేస్తాడు.

## చర్చ కోసం ప్రశ్నలు

1. వేషధారణతో ఉండుటకు ప్రేరణ ఏమిటి?
2. మనం ప్రార్థించేటప్పుడు యేసు రెండు సార్లు "జాగ్రత్తపడుము" అని హెచ్చరించినవి ఏమిటి?
3. ప్రార్థనను గూర్చి యేసు బోధించినప్పుడు తన మనస్సులో ఉన్న ఇద్దరు శ్రోతల పేర్లు వ్రాయండి.
4. ప్రార్థనలలో వివిధ రకాలను పేర్కొనండి.
5. అర్థం లేని మాటలను వల్లించవద్దని యేసు చెప్పిన మాటతో ఆయన వ్యవహరించిన సమస్య ఏమిటి?
6. అర్థవంతంగా మనం దేవునికి ప్రార్థన చేయగలగటానికి ముందు ఆయనను గూర్చి మనం తప్పక గుర్తించాల్సింది ఏమిటి?
7. మన అవసరతలేమిటో దేవునికి తెలిసియున్నట్లయితే, మనం ఆయనకు ఎందుకు ప్రార్థన చేయాలి?
8. సరైన విధానంలో మనం ప్రార్థించినప్పుడు దేవుని యొద్ద నుండి మనం పొందే కొన్ని ప్రతిఫలాలు ఏమిటి?
9. యేసు ప్రార్థనలో స్పష్టంగా కన్పించే మూడు ప్రక్రియలు ఏమిటి?
10. ఒక నిర్దిష్టమైన పాపాన్ని గూర్చి ఒక క్రైస్తవుడు ప్రార్థించేటప్పుడు ఒక ప్రధాన యాజకునిగా ఉండే యేసు యొక్క పాత్ర పట్ల మీ దృక్పథాన్ని తెల్పండి.
11. మన పాపపరిహారార్థ బలిగా మరియు ఒక ప్రధానయాజకునిగా యేసును మనం ఏ భావంలో వ్యత్యాసంగా చూడాలి?
12. దేవుని రాజ్యాన్ని గూర్చిన మీ దృక్పథాన్ని తెలపండి.